MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 29-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

- తీవ్రవాదుల దాడి హేయమైన చర్య
- భూ భారతి దేశానికే రోల్ మోడల్
- రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం
- భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దటమే లక్ష్యం



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 28: తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలం లోని మంగపూర్ గ్రామం లోని ప్రైవేటు ఫంక్షన్ హాలు లో భూభారతి అవగాహన సదస్సుకు, అటవీ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పి పంకజ్ పరితోష్ లతో కలసి పాల్గొన్నారు. దేశంలో తీవ్రవాదుల దాడికి నిరసనగా రెండు నిముషాల సమయం మౌనం పాటించారు. జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ

మిగతా 2లో

# భూభారతి రైతన్నల నేస్తం

ధరణి పేరుతో భూదందా సాగింది

చౌటుప్పల్, నారాయణపురానికి ప్రతి ఎకరానికి సాగు నీరు తీసుకొస్తా

గత ప్రభుత్వం కాదు.. ఇది ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 28(క్రైమ్ మిర్రర్):** అన్నం పెట్టే రైతుకు ఉండగా ఉంటామని చౌటుప్పల్, నారాయణపుర్ మండలానికి సాగునీరు తీసుకొచ్చే విదంగా కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేయడంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్వాగతం

మిగతా 2లో

# ముచ్చర్ల దళితుల భూమిని రక్షించండి

**మంత్రి కొండా సురేఖ, ఎంపి రఘునందన్ రావుకు పిర్యాదు**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 28:** ఏళ్ళ తరబడిగా సాగు చేసుకుంటున్న భూమిని కబ్జాదారుల నుండి రక్షించాలని ముచ్చర్ల దళితులు మంత్రి కొండా సురేఖకి, ఎంపి రఘునందన్ రావుకు పిర్యాదు చేశారు. సర్వే నెం. 82, రక్బ ఎ. 33-06 గుంటల భూమిని తమదేనంటూ వక్స్ బోర్డు జులుంను నిలుపుదల చేసి దళితులమైన తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన నిరుపేదలయిన దళిత రైతులు. ముచ్చర్ల గ్రామంలోని సర్వే నెం. 82 లో మొత్తం విస్తీర్ణము ఎ. 33-06 గుంటల భూమి తాత ముత్తాతల కాలం నుండి అంటే సుమారు 80 ఏళ్లకు పైగా భయ్యన్న మక్తగా పిలువబడే ఈ భూమిని సాగు చేసుకుంటు జీవనం గడుపుచున్నారు. భయ్యన్నస్వామి దేవుని నిలువెత్తు విగ్రహం కూడ ఇప్పటికి ప్రత్యక్షంగా ఉంది. ప్రక్కనే ఉన్న పాడుబడ్డ మజీదు గోడలకు ఇటీవల మరమ్మత్తులు చేసి ఆ భూమి మొత్తం వక్స్ బోర్డు క్రిందికి వస్తుందని, అట్టి భూమి కబ్జా నుంచి మమ్మల్ని తప్పించి ఇతర ముస్లింలకు అమ్ముకోవాలని కొందరు పలుకుబడి గల ముస్లింలు ముచ్చర్ల గ్రామ దళితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారితో తమ ప్రాణలకు భయం కూడ పొంచి ఉంది. కావున మాకు రక్షణ కల్పిస్తూ అట్టి భూముల విషయమై రెవెన్యూ రికార్డుల ప్రకారం విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి ధ్రువ పత్రాల నకలు కాపీలను జిల్లా కలెక్టర్ కి అందజేశారు

# దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించలన్నారు.





తీవ్ర వాదుల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వనికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎంపీ రఘు నందన్ రావుకు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.దతెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ, పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారన్నీ కూడ పొందుపరిచారని, రికార్డులో తప్పుల సవరణకు ,హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు కూడ అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ.. భూ భారతి చట్టం లో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించి, భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. దేశంలో 5 కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిలో 3 కోట్ల వరకు భూ సంబంధిత కేసులే ఉన్నాయన్నారు. భూ రికార్డులు డిజిటల్ గా మార్చాలని, భూ భూధార్ లాంటివి గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కూడ అప్పటి ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు..గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠం, అబాది భూముల సర్వే జరగాలన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ఎంతో అనుభవజ్ఞులతో తయారు చేశారని ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, గతంలో పేద రైతులను న్యాయస్థానాల చుట్టూ తింపారని అని అన్నారు. ప్రజా పాలన అనంతరం రైతు సంక్షేమ కార్యక్రమాలు అనేకం జరిగాయన్నారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫ్రీ బస్, 500 కే గ్యాస్ సిలిండర్, సన్నాళ్లకు బోనస్ ఇలాంటివి అమలు చేశారన్నారు. యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తాసిల్దార్ పర్వీన్ షేక్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# భూభారతి రైతన్నల నేస్తం

పలికి అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల విభజన శాస్త్రీయ పద్ధతితో జరగలేదు రాజకీయ అవసరాల కోసం 33 జిల్లాలను ముక్కలు చేశారని మండిపడ్డారు. పేద ప్రజలు సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయ చుట్టు తిరుగవద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గతంలో భూముల విషయంలో రైతులకు జరిగిన అన్యాలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కోహెడ లో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి

**అబ్దుల్లాపూర్మెట్:** గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గొర్రెలు సెల్ ఫోన్స్ నగదు అపహరించడమే కాకుండా కత్తులతో దాడి చేసి గాయపరిచిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ అందించిన వివరాల ప్రకారం కోహెడ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో నివసిస్తున్న రాసూరి నవీన్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. తన తండ్రి అయిన రాసూరి శ్రీశైలం కు చెందిన 250 గొర్రెలను నిత్యం రాత్రి పూట అదే గ్రామానికి చెందిన సంపత్ బాల్ రెడ్డి పొలంలో పడుకోబెట్టడం జరుగుతుంది. ఇటీవల శ్రీశైలం అనారోగ్యం బారిన పడడంతో కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో గొర్రెల ఆలన పాలన చూసేందుకు నవీన్ తన ఉద్యోగానికి మూడు రోజులు సెలవు పెట్టి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తన బావమరిది శ్రీకాంత్ తో కలిసి రాత్రి 8 గంటల సమయంలో భోజనం ముగించుకుని బాల్ రెడ్డి పొలంలో గొర్రెల మంద వద్ద నిద్రించాడు. మరుసటి రోజు తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో సుమారు పదిమంది గుర్తుతెలియని అపరిచితులు అక్కడకు వచ్చి నవీన్ శ్రీకాంత్ ల సెల్ ఫోన్లు లాక్కొని వారిపై కత్తులతో దాడి చేయడంతో నవీన్ కుడికన్నుపై నుదుటిపై కుడి భుజం వెనుక భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాంత్ ముఖంపై దాడి చేయడంతో అతని కుడి కన్ను దిగువ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాంత్ వద్ద ఉన్న ఐదువేల రూపాయల నగదును కూడా దుండగులు బలవంతంగా లాక్కున్నారు. బొలెరో వాహనంలో వచ్చిన అగంతకులు సుమారు 25 నుండి 30 గొర్రెలను వారి వాహనంలో ఎక్కించుకొని పారిపోయారు. వెంటనే నవీన్ 100 నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వగా హయత్ నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# ధాన్యం కొనడం లేదంటూ రోడ్డెక్కి ఆగ్రహించిన అన్నదాతలు

- రాస్తారోకోకు మద్దతు తెలిపిన సిపిఎం, బిజెపి



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని లోతుకుంట గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలోని ఐకెపి సెంటర్ లో గత 15 రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ వలిగొండ మండల కేంద్రంలోని భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతుల ధర్నాకు మద్దతుగా సిపిఎం, బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతుకుంట గ్రామంలో 15 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నేటికి కొనుగోలు ప్రారంభించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు అన్నారు. స్థానిక పోలీసుల జోక్యంతో రాస్తారోకో విరమించి ఏపీఎం జానీ తో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ ఏపీఎం జానీ నిర్లక్ష్యంతోనే 15 రోజులైనా కొనుగోలు చేయలేదని రాస్తారోకో చేసిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కల్కూరి రామచందర్, బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ లోతుకుంట గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో సోమవారం బీరప్ప,కామరతిల కళ్యాణ మహోత్సవాన్ని మల్లికార్జున కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మల్లికార్జున కురుమ సంఘం సభ్యులు గొంగళి కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు గోసాయిపల్లి మల్లేశం మాట్లాడుతు....బీరప్ప కామరథిల కల్యాణ మహోత్సవాలు ఈ నెల 23న ప్రారంభమయ్యాయని,మే 2న ముగుస్తాయని తెలిపారు.ఈ ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం,పెద్ద కొడప్గల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మండ్లు,మహేందర్ రెడ్డి,పార్టీ నాయకులు మల్లప్ప పటేల్,సాయిరెడ్డి,పాపిరెడ్డి,ఇస్మాయిల్ పటేల్,లింగం,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,బంధువులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వికారాబాద్ ప్రాంతా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం మా లక్ష్యం...!

- రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ఏసీఆర్,బృంగి జూనియర్ కళాశాల...!
- విద్యార్థులను,తల్లిదండ్రులను,అధ్యాపకులను అభినందించిన మాజీ మంత్రి..!
- గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం కళాశాల ప్రారంభించాం..!
- మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్...!

**క్రైమ్ మిర్రర్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లు చాలా ఉన్నప్పటికీ,ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంలో వారి కృషి,అంకితభం అభినందనీయమని మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్ అన్నారు.సోమవారం వికారాబాద్ పట్టణంలోని ఏసీఆర్, బృంగి జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను,తల్లదండ్రులను,అధ్యాపక బృందానికి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర రావు హాజరైయ్యారు.ముందుగా ఏసీఆర్,భృంగి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసిలో 470/468 మార్కులు సాధించిన దీపికను,బైపీసీలో 440/425 మార్కులు సాధించిన సాదియాను,440/424 సుమయ జహన్ ను,440/424 ఎండి ఇలియాస్ ను,అదేవిధంగా ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000/987 మార్కులు సాధించిన ఇందును,బైపీసీ 1000/994 మార్కులు సాధించిన కీర్తిని మాజీమంత్రి ఏ.చంద్రశేఖర్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం కళాశాలను ప్రారంభించామని గత 11 సంవత్సరాల నుంచి ఏసీఆర్, బృంగి జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు.ఈ ప్రాంత విద్యార్థుల కు నాణ్యమయిన విద్యనందించడం




మా లక్ష్యమని అన్నారు.ఏసిఆర్, బృంగి జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థినీ,విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన చాలా అభినందనీయమని తెలియజేశారు.అదే విధంగా మా కళాశాలలో చేర్పించిన విద్యరులకు తల్లిదండ్రులకు,విద్యార్థులు కష్టస్థాయి ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ధన్యవాదములు అని చెప్పారు. అనంతరం రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్ జ్ఞాపకలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శివప్రసాద్, కుమారస్వామి, వినోద్, రమాదేవి, మహేందర్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి...!

- పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని తనిఖీ చేసిన కలెక్టర్...!
- ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి...!
- భవన మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టాలి...!
- వైద్య సిబ్బందిని..అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతీక్ జైన్..!

**క్రైమ్ మిర్రర్/ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు.సోమవారం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్,లాబరేటరీ,మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని తెలిపారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు,గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు,ప్రసవాల వివరాలపై ఆయన ఆరా తీశారు.ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,ఏవైనా మందుల లోటు ఉంటే తన



దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని కలెక్టర్ తెలిపారు.అనంతరం పెద్దేముల్ బిసి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో తహసీల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్,డాక్టర్ శ్వేత, ఎంపిడిఓ, తదితరు వైద్య సిబ్బంది ఉన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపారు. సోమవారం నాడు ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో బాలాపూర్ చౌరస్తా దగ్గరలోని ఎస్ఎల్ఎన్ఎస్ కమాన్ దగ్గర మృతదేహం ఉందన్న సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడికి సంబంధించిన ఎటువంటి వివరాలు లభ్యం కాలేదని మృతుడి వయస్సు సుమారు 60 నుండి 65, ఎత్తు సుమారు 5.7 అడుగులు, తెలుపు రంగు గడ్డం, పాక్షికంగా తెల్లబడిన తల వెంట్రుకలు ఉన్నాయి, మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీ లో భద్ర పరచబడినదని, ఎవరికైనా తెలిస్తే మీర్పేట్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.



# నవాబ్ పేటలో కారు ఉనికి ఖతం అవ్వడం కాయం...!

- కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు..!
- పదేళ్లు పాలించి ప్రజలను మోసం చేసింది బీఆర్ఎస్...!
- నవాబ్ పేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి..!
- ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు...!





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజా పాలనతో పేదల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో కోల్పోయిందని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నవాబ్ పేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు ఓ ప్రకటనలో విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాఫ్‌గా మారిందన్నారు.పదేళ్లు పాలించి ప్రజలను మోసం చేసిన విషయం గుర్తించిన ప్రజలు సభకు వెళ్లేందుకు అయిష్టతను తెలిపారని అన్నారు. అయినా ఉనికి కోసం ప్రజలకు, కార్యకర్తలకు డబ్బుల ఆశ చూపించి సభకు తరలించారని అన్నారు.నవాబ్ పేట్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కోల్పోయిందని ఆరోపణలు చేశారు.ఒకప్పుడు సభ అంటే ఊరికో బస్సు పంపిన నాయకులు, ఇప్పుడు మూడు, నాలుగు గ్రామాలకు ఓ బస్సు కేటాయించి కార్యకర్తలను తరలించడం విడ్డూరంగా మారిందన్నారు.అయినప్పటికి ప్రజలు, కార్యకర్తలు సభ వద్దకు వెళ్లకుండానే వెనుదిరిగి వచ్చారని అన్నారు.రజతోత్సవ సభలో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మే ప్రసంగం చేశారని చెప్పారు. పదేళ్ల పాటు తెలంగాణ సంపదను దోచుకుని, అక్రమాలు,అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజా పాలన చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,కలెక్టర్

**నిజాంసాగర్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రెవిన్యూ శాఖ నిర్వహించిన "తెలంగాణ భూ భారతి చట్టం" (భూమి హక్కుల రికార్డు-2025) మండల స్థాయి అవగాహన సదస్సులో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,కామారెడ్డి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎడ్ల బండిపై ఎమ్మెల్యే ను,కలెక్టర్ ను ర్యాలీగా తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే,రెవెన్యూ యంత్రాంగాన్ని కోరారు.తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు.ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు,హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకొస్తామని వివరించారు.ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు,ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని చెప్పారు.ఎంతో మంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని,ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం తెచ్చామని తెలిపారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి విజ్ఞప్తులను తీసుకుని వాటిని పరిష్కరిస్తున్నామని అన్నారు.తెలంగాణ రైతులు,ప్రజల పాలిట శాపంగా మారిన ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలోకి విసిరేశామని,దాని స్థానంలో నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం,భూ భారతి పోర్టల్ రైతులకు చుట్టంలా సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుందని తెలిపారు.సాదాబైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని







పరిష్కరించనున్నామని,తొమ్మిది లక్షల 26 వేల సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయని,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్,రెవెన్యూ అధికారులు,నిజాంసాగర్ మండల నాయకులు,రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్,యోగేష్ ,సిఐ శ్రీనివాస్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ - వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్( బిట్టు), హరీష్ రెడ్డి లను అభినందించారు.





## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి:ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**జుక్కల్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పిట్లం,జుక్కల్,మద్నూర్,నిజాంసాగర్ మండలాల ఎంపీడీఓ అధికారులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరగాలని,ఇందులో ఎటువంటి అక్రమాలు జరగకుండా,పైరవీలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేదల సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత మన అందరి మీద ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# నర్సాపురం రవీందర్ స్వచ్ఛంద సంస్థ వారి అధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...!

- మానవ సేవ యే మాధవ సేవ అని గొల్లపల్లి తాసిల్దార్ వరదన్ అన్నారు.

**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్:** వేసవిలో ప్రజలకు దాహార్తి సమస్యను తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థ కృషి ప్రశంసనీయమని ఎమ్మార్వో పేర్కొన్నారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ... మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు.రవీందర్ స్వచ్ఛంద సంస్థ వారు గత నలుగురు సంవత్సరాలనుడి గొల్లపల్లి స్నల గుట్ట ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసుతునమని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొనవారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడూరి సత్యనారాయణ,బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, చెవులమద్ది శ్రీనివాస్, అంకం భూమయ్య పెనాలపు అశోక్, చిర్ర గంగాధర్, వేల్పుల రాజేష్, శ్రీనివాస్,సింహాచలం సత్యనారాయణ, మహంకాళి చంద్రశేఖర్,గంగాధర్ మధుసూదన్, లక్కకుల వెంకటేష్,సంగేమ్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్, రెండవ విలన్ బి ఆర్ ఎస్

- బిఆరెస్ ప్రభుత్వంలో కేంద్రం పదేళ్లలో పది లక్షల కోట్లు ఇచ్చింది.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** 2001లో ఏర్పడిన టీఆరెఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారాన్ని పంచుకొని తెలంగాణ ప్రాంత ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు మొదటి విలన్ అయితే టిఆర్ఎస్ పార్టీ రెండవ విలన్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట నెహ్రూ తెలంగాణాను బలవంతంగా ఆంధ్రలో కలిపారని ఆ తర్వాత తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి 1969వ సంవత్సరంలో తెలంగాణా తొలి దశ ఉద్యమం ప్రారంభమైందని ఆ ఉద్యమంలో 400 మంది తెలంగాణ వాదులను బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అలాంటి మోసపూరిత కాంగ్రెస్ పార్టీతో 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆరెస్ పార్టీ పొత్తు పెట్టుకుని కేంద్రంలో రాష్ట్రంలో అధికారాన్ని పంచుకొని తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు. 2009 డిసెంబర్ 9 నాడు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించిన తర్వాత ఆంధ్ర పెత్తందార్ల ఒత్తిడికి తలొగ్గి డిసెంబర్ 23 2009 నాడు తెలంగాణ ప్రకటనను వాపస్ తీసుకుంటే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని అన్నారు. ఆతర్వాత కేసీఆర్ మహాకూటమి పేరుతో తెలంగాణ వ్యతిరేక పార్టీ అయినా కాంగ్రెస్,టిడిపి, కమ్యూనిస్టులతో ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మరింత ఆలస్యం అయిందని దానికి ప్రతిఫలంగా 1200 మంది విద్యార్థులు నిరుద్యోగులను బలి తీసుకున్న పార్టీలు కాంగ్రెస్,టిఆర్ఎస్ అని అన్నారు. 2014 కంటే ముందు పార్లమెంటులో బిజెపి ప్రతిపక్ష నేత స్వర్గీయ సుష్మా స్వరాజ్ గారు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తెలంగాణ ఏర్పాటులో పెద్దన్న పాత్ర పోషించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని పరస్పర విమర్శలు చేసుకుంటున్నా కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలను అయోమయంలో పడేస్తున్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగిన వారే కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రులుగా కొనసాగుతూ గత ప్రభుత్వ వైఫల్యం వల్లే అప్పుల పాలు అయిందని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. బిఆరెస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని తొమ్మిదిన్నరేళ్లలో కేంద్రం నుండి 10లక్షల కోట్ల నిధులు ఇచ్చామని వీటికి సంబందించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మూడు గంటల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు కెసిఆర్ ఎందుకు స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్, బిఆరెస్ రెండు ఒక్కటేనని మొన్న జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రుజువయిందని ఎద్దేవాచేశారు.



## శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం: సుధాకర్

- కరాటే విద్యార్థులకు ప్రధానోత్సవం
- మాస్టర్ పి.ఎం.రామును అభినందించిన అతిథులు





**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అథ్లెటిక్స్ జాతీయ క్రీడాకారులు సుధాకర్ అన్నారు. యొద్ద గోజురియో కరాటే దు ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లోని నాగార్జున హై స్కూల్ లో కరాటే బెల్ట్ టెస్టును నిర్వహించారు. బెల్టుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా సుధాకర్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణకు, శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ క్రీడల్లో తర్ఫీదు పొందేందుకు మొగ్గు చూపాలని సూచించారు. కరాటే రంగంలో విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మాస్టర్ పి.ఎం.రాము తదితరులను ఆయన అభినందించారు. అంతకుముందు సుధాకర్ ను నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టి.శ్రీనివాస్, బి.రాము, ఎ.సతీష్, టి.సంజీవ్ సింగ్, అరుణ్ కుమార్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం - రైతుల చుట్టం.

- భూమి హక్కులు భద్రం-భూ సమస్యల సత్వర పరిష్కారం-
- రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు-
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ -

**కోదాడ: ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్):** రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం భూమి హక్కులు భద్రం కోసం భూసమస్యల సత్వర పరిష్కారం కోసం భూభారతి చట్టం రైతుల చుట్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు.సోమవారం కోదాడ చిలుకూరు మండల కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసినటువంటి భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం -2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారాన్ని భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని జూన్ 2 నుండి ఆన్లైన్ భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇక పై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని. చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహనకల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని,ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని,ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని ఎవరైనా వారి భూములకు సంబంధించిన పరిశీలించుకోవచ్చు అని వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు తహసీల్దార్ ధృవ కుమార్, చిలుకూరు ఎంపీఓ. ముక్కపాటి నరసింహారావు, మండల స్పెషల్ అధికారులు, మండల అధికారులు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మండల ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

**నల్గొండ జిల్లాలో సుమారు 82.97 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాక 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇరిగేషన్ పనులు చేపట్టలేదని విమర్శించారు. ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఏదుల ద్వారా నీరు అందించేందుకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. అలాగే హై లెవెల్ కెనాల్ కు 442 కోట్లు మంజూరు చేశామని, పిల్లాయిపల్లి కాలువ, శివన్న గూడెం నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్పనిసరిగా మంజూరు చేస్తామని ప్రకటించారు. మూసీ ని పునరుద్ధరణ చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులకు మేలు చేస్తామన్నారు. తమ హయాం లోనే ఎస్సెల్బీసీ ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు, మరో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడా పూర్తిచేస్తామని, అలాగే అయిటిపాముల లిఫ్ట్ పనులు కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మేలు చేసే నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి అతి త్వరలోనే స్టేజి వన్ ద్వారా సాగు నీరు అందిస్తామన్నారు. అలాగే రాచకాలువ పనులు పూర్తి చేస్తామని, గంధమల్ల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేసి తీరుతామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ కు కాల్వ విస్తరించి నీరందిస్తామన్నారు. పెళ్లిపాకల, గాజుపేట లిఫ్ట్ ఇరిగేషన్ ను చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల నుండి తుంగతుర్తికి సాగునీరు తెస్తామని, ఎస్సారెస్పీ ప్రాజెక్టును పునరుద్ధరణ చేసి నీళ్లు పెంచుతామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై రెండు నెలలకోసారి సమీక్షిస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని, యాసంగి ధాన్యం కలుపుకుని మొత్తం 2,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించామని, అంతేకాక సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలమూరు - రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు వంటివి పూర్తి చేయలేదని, అలాగే ఏ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, రేషన్ కార్డుల పై దొడ్డ








బియ్యం ఇచ్చారని, తాము సన్న బియ్యాన్ని ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని, రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని, నల్గొండ నుండి ఫిలిప్పీన్స్ కు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 36 కోట్ల రూపాయలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదనపు బ్లాక్ కు శంకుస్థాపన, సుమారు 50 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కలెక్టర్ కార్యాలయం అయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెరగడం, కార్యాలయాలు పెంపు వల్ల ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ సరిపోదని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 9 నెలల్లో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే ఇది వరకే బయట ఉన్న డీఈఓ, డీఎంహెచ్ఓ కార్యాలయాలు సైతం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతినెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, దీనితోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బీ రహదారుల లో భాగంగా 1600 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, అవసరమైతే మళ్లీ మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రణాళిక ప్రకారం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఉద్యోగులు ఇంటి కంటే ఎక్కువ సమయం కార్యాలయంలోనే ఉంటారని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదనంగా నిర్మిస్తున్న అదనపు బ్లాక్ ను 82,000 స్క్వేర్ ఫీట్లు విస్తీర్ణంలో నిర్మించడం జరుగుతుందన్నారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కింద 737 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని, ఈ ప్రాజెక్టు వల్ల 97,000 ఆయకట్టు పెరిగిందన్నారు. జిల్లాలో ఆయకట్టు పెరిగి, ధాన్యం ఉత్పత్తి నాలుగు రెట్లు పెరగడం వల్ల సన్నబియ్యాన్ని ఇవ్వగలుగుతున్నామని, అలాగే మొట్టమొదటి క్రిటికల్ కేర్ యూనిట్ ను నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని, ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కలిసికట్టుగా జిల్లాను ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు బ్లాక్ నిర్మిస్తున్నందుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్, ఎమ్మెల్సీలు శంకర్





నాయక్, నెల్లికంటి సత్యం, డీసీసీబీ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్, ఇన్చార్జి డీఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు 5 గురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శన ఇచ్చారు.







# అయుష్ కరాటే అకాడమీ విద్యార్థుల రికార్డ్...

చైతన్య కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభ...

భారత హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో ఘనత సాధించిన ఆయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు...




**దేవరకొండ టౌన్ ఏప్రిల్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి..** ఆయుష్ కరోటే అకాడమీ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ టి. చైతన్య ఆధ్వర్యంలో , బ్లాక్ బెల్ట్ మాతూరి మహా విష్ణుమూర్తి మరియు పున్న శ్రీజన్, భారతదేశం గర్వపడే రికార్డు సాధించారు అద్భుతమైన క్షణం, అపూర్వమైన విజయాన్ని నమోదు చేస్తూ, అయుష్ కరాటే అకాడమీ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ శ్రీ టి. చైతన్య , బ్లాక్ బెల్ట్ మాతూరి మహా విష్ణుమూర్తి, పున్న శ్రీజన్ కలిసి ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ఘనత సాధించారు. వారు భారత హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో తమ పేర్లను చిరస్థాయిగా లిఖించుకున్నారు. ప్రత్యేకమైన ఈ రికార్డు ప్రకారం, వారు 45,808 ఎయిర్ పంచెస్ (గాలిలో గుద్దులు) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 2025 ఏప్రిల్ 27 వ తారీకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, హైదరాబాద్, తెలంగాణ లో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని విట్టల్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ ఘనత పట్ల వారిని గోపీ మరియు నాగరాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు పతకాలు ప్రదానం చేస్తూ గౌరవించారు. ఈ ఘనత ఆయుష్ కరాటే అకాడమీ యొక్క నిబద్ధత, శ్రమ మరియు నైపుణ్యానికి నిదర్శనం. ఈ సందర్భంగా సెన్సై టి. చైతన్య మాట్లాడుతూ...., ఈ విజయాన్ని మా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మా టీమ్ అందరికీ అంకితం చేస్తున్నాను. ప్రతి భారతీయ యువకుడు తన లక్ష్యాన్ని చేరుకోవడంలో ధైర్యంగా ముందడుగు వేయాలి అని అన్నారు. అత్యధిక ఎయిర్ పంచెస్ 45,808 పంచుల తో ఆయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు రికార్డు సాధించిన ఘనత దక్కించుకున్నారు ఇండియన్ హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ విట్టల్,గోపీ, మరియు నాగరాజు చేతుల మీదుగా సర్టిఫికేట్లు, పతకాలు అందజేత అయుష్ కరాటే అకాడమీ మరోసారి నిరూపించుకుంది ు శ్రమ, నిబద్ధత, పట్టుదల ఉంటే ఏ విజయమైనా సాధ్యమేనని తెలియజేసింది


# కార్మికుడు ప్రకాష్ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో “పి కే ఎల్ లిమిటెడ్ కంపెనీ” లో ప్రకాష్ అనే కార్మికుడు గత 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాడు. ఆరోగ్యం బాగా లేనందున “పి కే ఎల్ లిమిటెడ్” కంపెనీలో విధులు మానేశాడు. ప్రకాష్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 1,18000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు ప్రకాష్ కు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 1,18000/- అలాగే కార్మికుని ఆరోగ్యం బాగాలేని కారణంగా గుడ్విల్ గా 1,50,000/- మొత్తం కలిపి 2,68000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు ప్రకాష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు తొలగించాలి

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్




**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** ఆల్విన్ కాలనీ డివిజన్ లొ సర్వే నెంబర్ 57, 336 గల ప్రభుత్వ భూములు కబ్జా చెసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని అలాగే డివిజన్ లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావ్ తో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ప్రజావాణి లో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యక్తుల దౌర్జన్యాలు, ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి అన్నారు. రాత్రికి రాత్రే ఇండ్లను కూలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండి పడ్డారు. ప్రవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. అలాగే అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు వేసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఎల్లమ్మబండ హిందు స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి ప్రజలకు త్వరతగతిన అందుబాటులో తేవాలని అన్నారు. డివిజన్ లొ డ్రైనేజ్, మంచినీటి సమస్యలను కూడా పరిష్కరించాలని కమిషనర్ ని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లు పట్టివేత.

**కోదాడ : ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్ ):** అక్రమంగా దొంగతనంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సోమవారం జగ్గయ్యపేట మండలం మల్కాపురం వాగు నుండి అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామ శివారులో ఇసుకను తరలిస్తున్న క్రమంలో మూడు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందన్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన నెమ్మాది జక్కయ్య, సనగాల వెంకటేశా, లింగబోయిన రమేష్, బాలాంత గణేష్, పోతుల శేఖర్, బొమ్మ పోయిన ఉపేందర్, నడికొప్పుల వీరబాబు లు అయిన ట్రాక్టర్లు టీఎస్ -29- టి -1908, టీఎస్-04-ఈ ఈ-7494, ఏపీ-16-ఏపీ-7653, ఏపీ-40-సియు-671 గల నాలుగు ట్రాక్టర్ల పై ఓనర్లపై డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# రెండు దశాబ్దాల స్నేహబంధం ఒకటైన వేల

చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న స్నేహితులు

పాములపహాడ్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో అల్లరి చేసిన స్నేహితులు

2004-2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** మండల పరిధిలోని పాములపహాడ్ జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రెండు దశాబ్దాల తర్వాత ఒకే చోట చిన్ననాటి స్నేహితులు కలుసుకొని వారి కష్ట సుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, యాదగిరి, వెంకటరత్నం, వెంకన్న లను ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు జ్యోతి, స్రవంతి, లక్ష్మీదేవి, సుష్మ, గాయత్రి, సరిత, ఉమాదేవి, ఉమారాణి , శ్రావణి, రేణుక, సంధ్య, అనిత, శృతి, పావని, సమత, విద్యార్థులు లక్ష్మణ్, రాము, శ్రవణ్,అంజి, కొండలు, క్రాంతి, పుల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కిరణ్, శేఖర్ రెడ్డి, అంజి, సైదులు ,వీరేష్, శ్రీధర్ రెడ్డి, మదన్ రెడ్డి, నాగయ్య, సందీప్, ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు...



# జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో పర్యాటకులు పై జరిగిన ఉగ్రదాడికి నిరసన




**జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :**జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జనసేన నాయకుడు మెంద వెంకట్ (దొరబాబు), పోతురాజు వెంకట సుభాష్, సలాది శంకర్, అంజి, సోడా సుబ్బు ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లోని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ నుండి రోడ్ నెంబర్ 1 కెపిహెచ్బి మెట్రో రైల్వే స్టేషన్ వరకు క్యాండిల్ ర్యాలీ తో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలి, ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా అను నినాదాలతో చేసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతీయులను అందులో హిందువులను వెతికి మరి 28 మందిపై దాడి చేసి చంపడం మహాగోరమని, ఉగ్రవాదులను వెంటనే హతమార్చాలని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అంతం చేయాలని, ఉగ్రవాదాన్ని అంతం మొందించే చర్యపై భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీపై ఎంతో నమ్మకం పెట్టుకొని ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**బాలానగర్, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ ప్రాంతానికి చెందిన తుక్కి శెట్టి. యోగేశ్వర్ కు రూ. 60 వేలు, బాలానగర్ ప్రాంతానికి చెందిన వెంకటాద్రి రాజేశ్వరి కు 32 వేలు, అల్లాపూర్ కి చెందిన అబేదబిరూ. 60వేలు, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ చెందిన కుక్కల బుజ్జమ్మ రూ. 31 వేల మంజూరైన చెక్కులను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ రూ. 1,83,500/- రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బాదిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరకపుడి గాంధీ**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా, శిల్ప బృందావన్, మహంకాళి నగర్, ఛత్రపతి శివాజీ నగర్ కాలనీల లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి కాలనీ లో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని, అదేవిధంగా కాలనీ లో వరద నీటి కాల్వ, డ్రైనేజి వ్యవస్థ ను మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని, వరద నీటి కాల్వ ఔట్ లెట్ లో పెరుకపోయిన చెత్త చెదారం తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ఓపెన్ నాలలో వరద నీటి కాల్వ లో పూడికతీత పనులు త్వరితగతిన చేపట్టి రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని అధికారులకు సూచించ్చారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు వరద ముంపు కు గురికాకుండా ఇప్పటినుంచే తక్షణ చర్యలు చేపట్టాలని, చెత్త చెదారం తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, వరద నీటి కాల్వ లో మురుగు నీరు కలవకుండా ప్రత్యేకంగా మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేసి అవసరమున్న చోట యు జి డి పైప్ లైన్ నిర్మాణము చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకుందాం అని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి గాని, కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు మేనేజర్ ఝాన్సీ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రైతన్నల నేస్తం

- ధరణి పేరుతో భూదందా సాగింది
- చౌటుప్పల్, నారాయణపురానికి ప్రతి ఎకరానికి సాగు నీరు తీసుకొస్తా
- గత ప్రభుత్వం కాదు.. ఇది ప్రజా ప్రభుత్వం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 28(క్రైమ్ మిర్రర్):** అన్నం పెట్టే రైతుకు ఉండగా ఉంటామని చౌటుప్పల్, నారాయణపుర్ మండలానికి సాగునీరు తీసుకొచ్చే విదంగా కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేయడంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్వాగతం పలికి అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల విభజన శాస్త్రీయ పద్ధతితో జరగలేదు రాజకీయ అవసరాల కోసం 33 జిల్లాలను ముక్కలు చేశారని మండిపడ్డారు. పేద ప్రజలు సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయ చుట్టు తిరుగవద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గతంలో భూముల విషయంలో రైతులకు జరిగిన అన్యాలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యుల ప్రతిభ

**71 సంవత్సరాల ఉన్న 10కే రన్ లో సత్తా చాటిన ఎస్ నారాయణరెడ్డి**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు బెంగళూరులో జరిగిన 10 కె రన్నర్స్ లో 71 సంవత్సరాలు ఉన్న ఎస్ నారాయణ రెడ్డి సత్తా ను చాటారు. సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు టిసిఎస్ వరల్డ్ బెంగళూరు 10 కే పరుగును విజయవంతంగా పూర్తి చేశారు. బెంగళూరులో ఆదివారం నిర్వహించిన టిసిఎస్ వరల్డ్ బెంగళూరు 10 కె పరుగు పందెంలో సిద్ధిపేటకు చెందిన ఎస్ నారాయణరెడ్డి, డాక్టర్ వీరన్న, గోపాల్, శ్రీహరి, నూనీగాని రాజు, లింగారెడ్డి, గన్ని శ్రావణ్ రెడ్డి బోడ శ్రీనివాస్, రమేష్ పాల్గొని విజయం సాధించారు. భారతదేశంలో ఎక్కడ మారథాన్ జరిగిన సిద్దిపేట రన్నర్స్ పాల్గొని విజయవంతం చేస్తున్నారని సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తుల బాపూ రెడ్డి తెలిపారు. ఈ విజయంతో సిద్దిపేట రన్నర్లు ప్రతిభ మరింత చాటుకుందన్నారు. ఈ సందర్భంగా రన్నర్లను అభినందించారు.